# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


| సోమవారం MONDAY 22.7.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | పాడ్యమి |
|---|---|---|---|
| | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue):27 ‖ వెల (Price) రూ.6.50 | | |

సోమవారం, సూర్యోదయం: 5-52, సూర్యాస్తమయం: 6-53. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి పగలు 1-12 వరకు. నక్షత్రం: శ్రవణం రాత్రి 10-21 వరకు. వర్జ్యం: రాత్రి 2-01 నుంచి రాత్రి 3-29 వరకు. రాహుకాలం: ఉదయం 7-30 నుంచి ఉదయం 9-07 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-48 నుంచి పగలు 1-48 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-15 వరకు. అమృతకాలం: పగలు 12-46 నుంచి పగలు 2-14 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## బైడెన్!



**అమెరికా అధ్యక్ష రేసు నుంచి తప్పుకున్న జో**

డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా కమలాహారిస్ పేరు ప్రతిపాదన

అధ్యక్ష ఎన్నికల ముంగిట అనూహ్య పరిణామం › 7

**పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..**



ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని బండారుపల్లి వద్ద ఆదివారం నాడు ర్యాలవాగులో వరద ప్రవాహ ఉధృతికి కొట్టుకుపోయిన రహదారి

# 'ముసురు'కున్న వాన

## 3 రోజులు భారీ వర్షాలు

**24 జిల్లాలకు యెల్లో అలర్ట్**

**వేంపల్లెలో 18 సెం.మీ వాన**

- **రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వాన**
- **పొంగుతున్న వాగులు, చెరువులు**
- **తెగిన రోడ్లు.. నిలిచిన రాకపోకలు**
- **గోదావరి, ప్రాణహితల్లో వరద ఉధృతి**
- **వర్షాలకు ఇద్దరి మృతి.. ఒకరి గల్లంతు**

*బంగాళాఖాతంలో* ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోత వానలకు తోడు ఎగువనుంచి వస్తున్న వరద కారణంగా వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. భూపాలపల్లి-పెద్దపల్లి, ములుగు- ఛత్తీస్‌గఢ్ సహా పలుమార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. వరదనీటి తీవ్రతకు కొన్ని చోట్ల రహదారులు కొట్టుకుపోయాయి. మరోవైపు కడెం వాగు నుంచి నీటిని వదలడంతో గోదావరి వరద ప్రవాహ ఉధృతి మరింత పెరిగింది. ప్రాణహిత లోనూ వరద పోటెత్తుతున్నది. ఎడతెగని వాన కారణంగా సింగరేణిలోని 20 ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. › 10




### విరిగిపడిన కొండచరియలు

గౌరీకుండ్-కేదార్‌నాథ్ మార్గంలో ప్రమాదం › 7

ముగ్గురు యాత్రికుల మృతి.. 8 మందికి గాయాలు

వర్షాలతో జాగ్రత్త.. ఉత్తరాఖండ్ సర్కార్ హెచ్చరిక

# నూలుపోగే ఉరితాడు!



**రాష్ట్రంలో నేతన్నల మరణ మృదంగం** | **7 నెలల్లో 12 మంది ఆత్మహత్య**

- చితికిన చేనేతరంగం.. కార్మికుల హాహాకారం
- కేసీఆర్ పాలనలో నేతన్నకు పథకాల సాంత్వన
- కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ స్కీములన్నీ రద్దు
- వర్క్ ఆర్డర్లు లేక మూతపడిన పరిశ్రమలు
- బతుకమ్మ చీరలపై ఇంతవరకు ఊసే లేదు
- పట్టని కార్మికుల గోస.. పైగా అవహేళనలు
- మూలనపడిన సాంచాలు తుక్కుగా అమ్మకం
- పదేండ్ల కిందటి చేనేత దుస్థితి పునరావృతం

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చీరాగానే వర్క్ ఆర్డర్లు నిలిపివేయడం, చేనేత కార్మికులకు ఎలాంటి ప్రోత్సాహం అందించకపోవడంతో వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో పడింది. మరమగ్గాలు నడుపుతూ కుటుంబాన్ని పోషించుకునేవారు చేతిలో పనుల్లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడాల్సి వస్తున్నది. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను అటక్కెక్కించడంతో చేనేతరంగం చితికిపోయింది. రాష్ట్ర వస్త్ర శాఖ కుదేలు కావడంతో సాంచాలను తుక్కుకింద అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇటు పనుల్లేక.. అటు కుటుంబాలను పస్తులుంచలేక.. మరోవైపు అప్పులు తీర్చే దారిలేక ఏడు నెలల్లోనే 12మంది నేతన్నలు ఆత్మహత్య చేసుకోవడం పరిస్థితి తీవ్రతను కండ్లకు కడుతున్నది. చేనేత రంగంలో మళ్లీ పదేండ్ల నాటి దారుణ పరిస్థితులు వచ్చాయని కార్మికుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది.

**నిలిచిపోయిన బతుకమ్మ చీరల ఆర్డర్లు**

బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2017 నుంచి 2023 వరకు ఏడేండ్లపాటు నిరంతరాయంగా బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని అమలుచేసింది. కష్టతరమైనా › 12వ పేజీలో

**బీఆర్‌ఎస్ హయాంలో..**

- నేతన్నలకు వర్క్ ఆర్డర్లు ఇచ్చింది
- మరమగ్గాలు ఆధునీకరించింది
- నూలు, రంగులకు సబ్సిడీ ఇచ్చింది
- పాత రుణాలను మాఫీ చేసింది కొత్తగా పావలావడ్డీ రుణాలిచ్చింది
- సబ్సిడీపై విద్యుత్తు అందించింది
- వర్కర్-టు-ఓనర్ పథకం తెచ్చింది

ఇలా చేనేత రంగానికి ఇచ్చిన ప్రోత్సాహకాలతో పదేండ్లలో ఆత్మహత్యలకు అడ్డుకట్ట పడింది.

**కాంగ్రెస్ పాలనలో..**

- గత సంక్షేమ పథకాలను ఆపేసింది
- ప్రభుత్వ వర్క్ ఆర్డర్లను నిలిపేసింది
- రూ.2కే ఇచ్చిన యూనిట్ కరెంట్‌ను రూ.8.5కు పెంచింది
- అటకెక్కిన వర్కర్-టు-ఓనర్ పథకం

ఫలితంగా పనుల్లేక నేతన్నలు అప్పులపాలయ్యారు. కుటుంబ పోషణ భారమై ఏడు నెలల్లోనే 12 మంది తనువు చాలించారు.



*80 వేల కోట్లతోనే కాళేశ్వరం సాకారం*

# మూసీ సుందరీకరణకు 1.5 లక్షల కోట్లా?

- ప్రాజెక్టుపై అంత మమకారం ఎందుకో?
- మూడింతలు పెరిగిన ప్రాజెక్టు అంచనాలు కాంగ్రెస్ ప్రభుత్వ ధన దాహానికి సాక్ష్యాలు
- తెరవెనుక బాగోతం ప్రజలు గమనిస్తున్నరు

**బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

*మూసీ ప్రాజెక్టుపై ప్రభుత్వానికి ఎందుకింత మక్కువ? చివరి దశలో ఉన్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పక్కనపెట్టి, మూసీ సుందరీకరణపైనే ఎందుకు ఎక్కువ ఆసక్తిని చూపుతున్నది. థేమ్స్ నదిలాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏమిటి? -కేటీఆర్*

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): మూసీ ప్రాజెక్టు సుందరీకరణకు రూ. 1.5 లక్షల కోట్లా? అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పుట్టినగడ్డను విస్మరించి మూసీ సుందరీకరణపై దృష్టిపెట్టడం వెనుకున్న మతలబు ఏమిటని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. మూసీని అందంగా ముస్తాబు చేసేందుకు రూ. 50 వేల కోట్లు అని ఒకసారి, రూ. 70 వేల కోట్లు అని ఇంకోసారి చెప్పారని, ఇప్పుడేమో రూ. 1.5 లక్షల కోట్లు ఖర్చు చేస్తామని సీఎం చెప్తుండడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. తెలంగాణ రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు 80 వేల కోట్లయితేనే గల్లీ నుంచి ఢిల్లీదాకా కాంగ్రెస్ గగ్గోలు పెట్టిందని, మరి సుందరీకరణకే రూ. 1.5 లక్షల కోట్లా? అని నిప్పులు చెరిగారు. 'ఇంతకీ మూసీ ప్రాజెక్టుతో › 2వ పేజీలో



# ఢిల్లీలో తెలంగాణ పరువు తీయకు

- కాళేశ్వరంపై ఉత్తమ్‌కి అవగాహన లేదు
- పునరుద్ధరణపైనా పొంతనలేని మాటలు
- విద్యుత్తు ఖర్చులపైనా స్పష్టత లేదు
- కేంద్ర సంస్థల మాదిరిగా ఎన్‌డీఎస్‌ఏ
- మేడిగడ్డ కుంగుబాటు దురదృష్టకరం
- దానిని పునరుద్ధరిస్తే కాంగ్రెస్‌కే పేరు
- ఉత్తమ్ వ్యాఖ్యలపై హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్, జూలై21 (నమస్తే తెలంగాణ): మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొంచెం సోయితెచ్చుకుని మాట్లాడాలని, ప్రాజెక్టులపై ఢిల్లీలో మాట్లాడి తెలంగాణ పరువు తీయవద్దని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హితవు పలికారు. రాజకీయ విమర్శలు కట్టిపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును పునర్ వినియోగంలోకి తీసుకురావడంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. కరెంటు ఖర్చులపై మంత్రి వ్యాఖ్యలు ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సమావేశం ముగిసిన అనంతరం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై నిప్పులు › 2వ పేజీలో



## రాష్ట్రం అప్పు మరో 3 వేల కోట్లు

**ఆర్బీఐ ద్వారా రేపు బాండ్ల వేలం**

**వారం క్రితమే 2 వేల కోట్ల రుణం**

**8 నెలల్లో రూ.35 వేల కోట్లు అప్పు చేసిన రేవంత్ సర్కార్** › 3




## విదేశీ విద్యానిధి ఎప్పుడు?

**7 నెలల క్రితమే ముగిసిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్**

**ఇప్పటికీ ప్రకటించని జాబితా**

**విద్యాభ్యాసం ముగుస్తున్నా అందని ఆర్థిక సాయం** › 12







# రుణమాఫీ పరేషన్!

## అమలులో రేషన్‌కార్డే కీలకం.. లేదు లేదంటూనే సర్కారు కోతలు

- ముఖ్యమంత్రి చెప్తున్నా జరగని రుణమాఫీ
- కార్డులేకున్నా, సర్కారు కొలువున్నా కట్
- పీఎం కిసాన్ నిబంధనలే దీనికీ అమలు
- అందుకే అర్హుల జాబితాలో భారీగా కోత
- పీఎం కిసాన్ లబ్ధిదారులు 33 లక్షలు
- రుణమాఫీ లబ్ధిదారులు 32 లక్షల మంది




హైదరాబాద్, జూలై 21(నమస్తే తెలంగాణ): రుణమాఫీ అర్హుల జాబితాలో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా కోతలు పెడుతున్నది. రేషన్‌కార్డు లేని కుటుంబాలకు, ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు, పెన్షన్‌దారులకు, ఆదాయపు పన్ను చెల్లించే వారికి రుణాన్ని మాఫీ చేయడం లేదు. రూ. లక్ష వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం అందులో వీరికి మొండి చెయ్యి చూపించింది. తమ రుణం మాఫీ అయిందేమోనని ఆశగా బ్యాంకుకు వెళ్లిన వీరికి › 3వ పేజీలో

### లక్ష రుణం ఉంటే.. మాఫీ 21,453



*2023 డిసెంబర్ నాటికి నాకు ఎస్‌బీఐలో రూ.లక్ష అప్పు ఉంది. కానీ బ్యాంక్ నుంచి నా ఫోన్‌కు రూ.21,453 మాత్రమే మాఫీ అయినట్టు మెసేజ్ వచ్చింది. ప్రభుత్వం రైతుభరోసా ఇచ్చివుంటే మూడెకరాలకు 22,500 వస్తాయి. రైతుబంధుకు బదులు రుణమాఫీ చేసి నన్ను ఎటూ కాకుండా చేసిన్రు.*

*-సలుగు వెంకటేశ్వర్లు, కొమ్ములవంచ, మహబూబాబాద్ జిల్లా*



# తెలంగాణలో బలపడుతున్న బీఆర్‌ఎస్

- **ముందు మరింతగా పెరగనున్న పార్టీ ప్రభావం**
- **బీజేపీ మనుగడ కష్టమే.. పోరాడినా ఫలితం సున్నా**
- **రేవంత్‌రెడ్డి సర్కార్‌ను బీజేపీ ఇరుకున పెట్టబోదు**
- **ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు పీవీఎస్ శర్మ**

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ మళ్లీ పుంజుకున్నదని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, ఆమ్ ఆద్మీ పార్టీ గుజరాత్ జనరల్ సెక్రటరీ పీవీఎస్ శర్మ ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఆ పార్టీ ప్రభావం చూపుతుందని తెలిపారు. ఇక ఆ రాష్ట్రంలో బీజేపీ మనుగడ కష్టమేనని, ఎంతగా పోరాడినా ఫలితం ఉండబోదని తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి సర్కార్‌ను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఇరుకున పెట్టబోదని పేర్కొన్నారు. రాష్ట్ర సర్కారును బీజేపీ విమర్శించబోదని, అస్థిరపర్చాలనీ చూడదని శర్మ పేర్కొన్నారు. ఢిల్లీ ప్రభుత్వం స్థిరంగా ఉండాలనే బీజేపీ కోరుకుంటున్నదని తెలిపారు.



ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నంతో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న సీఎం రేవంత్

# 18వసారి సీఎం ఢిల్లీకి

**క్యాబినెట్ విస్తరణపై అధిష్ఠానంతో చర్చలు**

**పీసీసీ అధ్యక్షుడిని నియమించాలని కోరే చాన్స్**

**వరంగల్ సభకు రావాలని రాహుల్‌కు ఆహ్వానం**

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ఢిల్లీకి వెళ్లారు. రెండు రోజుల పర్యటన తర్వాత సోమవారం రాత్రికి తిరిగి వచ్చే అవకాశం ఉన్నది. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఢిల్లీలో పర్యటించటం ఇది 18వ సారి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం రాత్రే ఢిల్లీకి వెళ్లారు. వీరిద్దరూ రెండు రోజులపాటు కాంగ్రెస్ అధిష్ఠాన పెద్దలతో పలు అంశాలపై చర్చించనున్నారు. రుణమాఫీ నేపథ్యంలో వరంగల్‌లో నిర్వహించనున్న సభకు ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆహ్వానించనున్నారు. క్యాబినెట్ విస్తరణపైనా మరోసారి చర్చించనున్నట్టు తెలిసింది. ఆషాఢ మాసం ముగుస్తున్న నేపథ్యంలో మరోసారి క్యాబినెట్ విస్తరణపై ఒత్తిడి తేనున్నారు. కొత్తగా బీఆర్‌ఎస్ నుంచి వచ్చే ఎమ్మెల్యేలకు › 3వ పేజీలో

# బాత్‌రూంలో 3 శవాలు!

- **విగత జీవులుగా భార్యాభర్తలు, కుమారుడు**
- **సొంత ఫ్లాట్‌లోనే అనుమానాస్పద మృతి**
- **6-7 గంటల తర్వాత గుర్తించిన స్థానికులు**

అమీర్‌పేట్ (హైదరాబాద్), జూలై 21: దంపతులు సహ మానసిక స్థితి సరిగా లేని వారి కొడుకు ఇంటిలోని స్నానాల గదిలో విగతజీవులుగా పడి ఉన్నారు. అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్టుగా భావిస్తున్న ఈ ఘటన హైదరాబాద్ సనత్‌నగర్ పరిధిలోని జెక్‌కాలనీలో ఆదివారం సాయంత్రం › 12వ పేజీలో




వీధికుక్కల దాడుల నుంచి రక్షించాలంటూ పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఎదుట ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలుపుతున్న కొంపల్లి మున్సిపాలిటీ నార్త్ ఎన్‌సీఎల్ కాలనీ చిన్నారులు

# కుక్కల నుంచి కాపాడండి ప్లీజ్

**రేవంత్ అంకుల్ రక్షణ కల్పించండి!**

**వీధి కుక్కల బారినపడి రెండేండ్లలో 75 మందికిపైగా గాయాలపాలు**

**ప్లకార్డులు చేబూని చిన్నారుల నిరసన**

**కొంపల్లి మున్సిపల్ కమిషనర్‌పై స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు** › 3

**పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఎదుట నార్త్ ఎన్‌సీఎల్ కాలనీ బాలల ప్రదర్శన**